ప్రత్యేకాధికారుల బాధ్యతల స్వీకరణ

సత్తుపల్లి స్పెషలాఫీసర్‌గా సునీల్‌రెడ్డి..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి మండల ప్రజాపరిషత్ స్పెషలాఫీసర్‌గా టి.సునీల్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రస్తుతం జిల్లా యువజన, క్రీడల అధికారిగా పని చేస్తున్నారు.

ముదిగొండకు విజయలక్ష్మి..



ముదిగొండ: ముదిగొండ మండల ప్రత్యేకాధికారిణిగా గిరిజన సంక్షేమశాఖ డీడీ ఎస్.విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు.

కల్లూరుకు సునీత..



కల్లూరురూరల్: కల్లూరు మండల ప్రజా పరిషత్ స్పెషలాఫీసర్‌గా జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ సునీత నియమితులయ్యారు. సునీత గతంలో ప్రజాపాలన కార్యక్రమానికి కల్లూరు మండల స్పెషలాఫీసర్‌గా వ్యవహరించారు.

వేంసూరుకు హుస్సేన్



వేంసూరు: వేంసూరు మండల ప్రత్యేకాధికారిగా జిల్లా ఆడిట్ విభాగం ఉపసంచాలకులు భూక్య హుస్సేన్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు.

పెనుబల్లికి శ్రీనివాసులు..



పెనుబల్లి : పెనుబల్లి మండల స్పెషల్ ఆఫీసర్‌గా ఖమ్మం సర్వే, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ డి.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు.

క్లుప్తంగా

సత్తుపల్లి ఎంఈఓగా వెంకటేశ్వరరావు



సత్తుపల్లి: సత్తుపల్లి ఎంఈఓగా చలంచర్ల వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. వేంసూరు, పెనుబల్లి మండలాలకు ఎంఈఓగా పనిచేస్తున్న ఆయనకు సత్తుపల్లి ఎంఈఓగా బాధ్యతలు అప్పగించారు.

టౌన్‌ప్లానింగ్ అధికారిగా రాజు



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారిగా కె.రాజు బాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలతో మున్సిపాలిటీలో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ అయ్యాయి. జేఏఓగా కె.కిరణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్‌గా పి.లోకేష్, సీనియర్ అసిస్టెంట్‌గా సిహెచ్ శ్రీనివాస్, శానిటరీ జవాన్లుగా వి.వెంకటేశ్వర్లు, నీలకంఠం, షేక్ షఫీ అహ్మద్, తోటమాలిగా జి.భాస్కర్‌రావు బదిలీపై వచ్చారు.

పోస్ట్ మాస్టర్‌పై ఫిర్యాదు

మధిరరూరల్: మండల పరిధిలోని మహదేవపురం పోస్ట్ మాస్టర్‌పై గ్రామస్తులు మంగళవారం మధిర సబ్ డివిజన్ పోస్ట్ ఆఫీస్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామస్తులకు వచ్చిన ఉత్తరాలు సకాలంలో ఇవ్వకుండా పోస్ట్ మాస్టర్ మధుబాల కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపైప్రశ్నిస్తే ఘర్షణకు దిగుతున్నారని తెలిపారు.

పూడిక తీత పనులకు శంకుస్థాపన

ఎర్రుపాలెం: మండలంలోని కట్లేరు కుడి కాల్వ పూడిక తీత పనులకు ఇనగాలి గ్రామంలో మంగళవారం శంకుస్థాపన చేశారు.మాజీ సర్పంచ్ యరమల వెంకటరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ఐలూరి నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు బొబ్బిళ్లపాటి బాబురావు, బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కుర్చీలు చోరీ

ముదిగొండ: ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కుర్చీలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఆస్పత్రి ఆవరణలోని మీటింగ్‌హాల్ తాళాన్ని గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి పగలగొట్టి అందులోని 15 కుర్చీలు చోరీ చేశారు. ఈ మేరకు పీహెచ్‌సీ వైద్యాధికారిణి అరుణాదేవి మంగళవారం పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై నరేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి..

సత్తుపల్లిరూరల్: విస్తృతంగా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులకు తగిన స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సౌకర్యాలు మెరుగు పరచాలని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకులు అమర్లపూడి శరత్, మండల కార్యదర్శి రాజు ప్రభుత్వాన్ని కోరారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలకు వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయని, ఈ నేపథ్యంలో వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచి రోగులకు భరోసా కల్పించాలని కోరారు.

సార్ స్ఫూర్తి మరవలేనిది..

జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మలిదశ పోరాటంలో జయశంకర్ సార్ ఇచ్చిన స్ఫూర్తి మరవలేనిదని పలువురు అన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: గంగారం 15వ బెటాలియన్‌లో జయశంకర్ చిత్రపటానికి నివాళి..



పెనుబల్లి : మండల పరిషత్ కార్యాలయంలో..



మధిర : మదుపల్లిలో..



సత్తుపల్లిటౌన్: జయశంకర్ విగ్రహం వద్ద మట్టా దయానంద్, నాయకులు



కల్లూరురూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో..



ముదిగొండలో..



ఏన్కూరు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..



ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



వైరారూరల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..



బోనకల్: బస్టాండ్ సెంటర్‌లో..

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ..



రికార్డులు తనిఖీ చేస్తున్న సీడీపీఓ నిర్మలజ్యోతి

కల్లూరురూరల్: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ నిర్మల జ్యోతి మంగళవారం తనిఖీ చేపట్టారు. చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని వాచ్యానాయక్ తండా, పేరువంచ సెక్టార్ పరిధిలోని ముగ్గు వెంకటాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. ఈ కేంద్రాలకు వచ్చే లబ్ధిదారులతో మాట్లాడారు. తల్లిపాల వారోత్సవాలపై మహిళలతో చర్చించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, కేంద్రాలు పని వేళలను కచ్చితంగా పాటించాలని సీడీపీఓ నిర్మలజ్యోతి అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుజాత, భవాని తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు వితరణ



పుస్తకాలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ విద్యార్థులకు నంబూరి నారాయణరావు నోట్ పుస్తకాలను వితరణగా అందజేశారు. క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ దారా శ్రీనువాసరావు, హెచ్‌ఎం ప్రసూన, సభ్యులు కటికి వెంకటేశ్వర్‌రావు, వేమిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, దగ్గుల ప్రభాకర్‌రెడ్డి, చాపల నరసింహారావు పాల్గొన్నారు.

ఏన్కూరు: మండల పరిధిలోని నాచారం ప్రాథమికోన్నత విద్యార్థులకు కొప్పుల గోపయ్య, నాగరత్నం మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకుడు అప్పారావు, చెరుకు అప్పారావు, వక్కంతుల సాగర్ నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బర్లు వితరణ చేసారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్ రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి

ముదిగొండ: ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మరణించిన వ్యక్తి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి అంజయ్యగౌడ్ డిమాండ్ చేశారు. మండలపరిధిలోని గోకినేపల్లిలో నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యులు మరికంటి శ్రీనివాసరావు, చందర్‌రావు, వెంకన్న, శంకరయ్య, రాంబాబు, బుచ్చిరాములు, కృష్ణయ్య, దాసు వీరబాబు, సాయి, ఉపేందర్, మొక్క జయమ్మ, గునగంటి రమ్య పాల్గొన్నారు.

రేపు 'సఫాయి బంద్'

కారేపల్లి/ ముదిగొండ: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ వర్కర్లు గురువారం 'ఒక్క రోజు సఫాయిబంద్' నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. కారేపల్లిలో హుస్సేన్, యాదగిరి, తిరపయ్య, వెంకటేష్, గౌతమ్, రాజు, శ్రీను, బ్రహ్మం, మోహన్, ఉపేందర్, ముదిగొండలో సీఐటీయూ మండల కార్యదర్శి కల్యాణ్, కార్మికులు రాము, శ్రీహరి, రవి, నాగేశ్వరరావు, నవీన్, ఆదినారాయణ ఉన్నారు

స్వచ్ఛత పాటించండి..

సత్తుపల్లి: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కాకర్లపల్లి పంచాయతీ కార్యదర్శి రాజగోపాల్, ఏఎన్‌ఎం మంజుల సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించారు. అంగన్‌వాడీ టీచర్ సంధ్యారాణి, పరిమి శ్రీను పాల్గొన్నారు.

ఏన్కూరు: మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని ఎంపీడీఓ సకినాల రమేష్ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేసారు. మండల పంచాయతీ అధికారి వీవీఎస్ నారాయణ, హెచ్‌ఎం సైదయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సత్తుపల్లి: కాకర్లపల్లిలో శ్రమదానం

ముదిగొండ: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఖానాపురం, సువర్ణాపురం గ్రామాల్లో తాగునీటి వనరులు శుభ్రపరిచే కార్యక్రమం, క్లోరినేషన్ కార్యక్రమాలను ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి పరిశీలించారు. నీటి సరఫరా జరుగుతున్న ప్రదేశాల్లో క్లోరినేషన్ స్థాయిలను ఆయన పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జయరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఏన్కూరు: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు



ముదిగొండ: సువర్ణాపురంలో క్లోరినేషన్..

హెడ్ కానిస్టేబుల్‌కు సేవా పురస్కారం



బాబురావుకు పురస్కారం అందజేస్తున్న సభ్యులు

పెనుబల్లి: వియంబంజర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బాబురావుకు వరంగల్ కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా పురస్కారాన్ని అందించారు. బాబురావు మధిర, తిరువూరు ప్రాంతాల్లో అనాథలకు, పేదలకు చేసిన సేవలను గుర్తించి వరంగల్ లెజెండ్ పురస్కారం అందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండమీద రాజన్నబాబు, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గుండేటి నరేందర్, యనముల రాము, కార్పొరేటర్లు బసవరాజు కుమార్, కోశాల పద్మస్వామి గౌడ్ తదితరులు ఉన్నారు.

సీఎం సలహాదారుడు నరేందర్‌రెడ్డికి సన్మానం



జ్ఞాపిక బహూకరిస్తున్న విజయబాబు

సత్తుపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని మంగళవారం హైద్రాబాద్‌లో జరిగిన తెలంగాణ కార్పొరేషన్ చైర్మన్ల ఆత్మీయ సమ్మేళనంలో టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు సత్కరించారు. ఈ సందర్భంగా విజయబాబును నరేందర్‌రెడ్డి శాలువాతో అభినందించారు.

పోలీస్‌స్టేషన్‌లో అడిషనల్ డీసీపీ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ప్రసాదరావు

కారేపల్లి: కారేపల్లి పోలీస్‌స్టేషన్‌ను అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్)జి.ప్రసాదరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతల విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పలు విషయాలపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్‌ఐ ఎన్.రాజారాం పాల్గొన్నారు.

పదోన్నతులు ఇవ్వకపోతే ఆందోళనలు



మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

సత్తుపల్లిటౌన్: విద్యుత్‌శాఖలో ఏడేళ్లుగా పదోన్నతులు లేవని, ప్రభుత్వం పదోన్నతులు లేకుండా బదిలీ చేపట్టాలని చూస్తే ఆందోళన తప్పదని జేఏసీతో కలిసి ఆందోళన చేస్తామని విద్యుత్ ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టీయూసీ-327 యూనియన్) జిల్లా అధ్యక్షుడు ఎం.సత్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సత్తుపల్లిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన డివిజన్ స్థాయి సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి అనుబంధ యూనియన్ అయినప్పటికీ ఉద్యోగుల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా డిఎస్‌వి ప్రసాద్, కార్యదర్శిగా బి.శంకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సహాయ కార్యదర్శిగా బి.రాందాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి.శ్రీనివాసరావు, డివిజన్ ప్రతినిధిగా బి.చంద్రకళ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా జి.రామదాసు, ఎం.పూర్ణచంద్రరావులతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి వి.సీతారామగోపాల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.రవికుమార్, జిల్లా కోశాధికారి ఆర్.సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు జయప్రకాష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని నియమించాలని ఆదేశం..



కలెక్టర్‌ను కోరుతున్న నాయకులు, ఎంఈఓ

కారేపల్లి: మండల పరిధిలోని జైత్రాంతండా ప్రాథమిక పాఠశాలలో తక్షణమే ఉపాధ్యాయుడిని నియమించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ డీఈఓను ఫోన్‌లో ఆదేశించారు. 52 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు 1 నుంచి 5వ తరగతి వరకు బోధిస్తున్నారని అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని విద్యార్థులు స్కూల్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ మేరకు మంగళవారం గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎంఈఓ జయరాజు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ మేరకు కలెక్టర్ మరో ఉపాధ్యాయుడిని నియమించాలని ఆదేశించారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత

కారేపల్లి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను పోలీసులు గుర్తించి బాధితులకు మంగళవారం అప్పగించారు. సుజాతనగర్‌కు చెందిన ఎస్‌కె.జావీద్, ఖమ్మానికి చెందిన పంజా ఉపేందర్ పోగొట్టుకొని సీఈఐఆర్ పోర్టర్ ఫిర్యాదు చేయగా పోలీసులు ట్రేస్‌చేసి బాధితులకు అందజేసినట్టు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని నర్సింహాపురం, గుంటుపల్లి గోపవరం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ.73,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెక్కులను ఎమ్మెల్సీ అడుగుబెల్లి నర్సిరెడ్డి కృషితో మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగ్గుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, హనుమంతరావు, మేడగాని తిరుపతిరావు, వెంకట్రామయ్య, బసవయ్య, అమరయ్య, సుబ్బారెడ్డి తదితరులున్నారు.

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామంలో లబ్ధిదారుడికి మంజూరైన రూ.27 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టా రవి, అన్నపురెడ్డి శేషులు, షేక్ నాగులమీరా, హుస్సేన్, పులిపాటి గోపి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వేంసూరు: సీజనల్ వ్యాధులపై అధికారులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయనంద్ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించి రోగులతో మాట్లాడారు. సమస్యలు, వైద్యం ఎలా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మండల పరిధిలోని అమ్మపాలెం పెద్ద చెరువు అలుగు పోస్తుండగా కుసుపు కుంకుమతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చాకాయల సోమిరెడ్డి, మండలాధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, అట్లూరి సత్యనారాయణరెడ్డి, కుప్పిరెడ్డి సీతారెడ్డి, కాంతరెడ్డి, బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మందపాటి రాఘవరెడ్డి, కృష్ణరెడ్డి, శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న దృశ్యం

వైరారూరల్: మండలంలోని కేజీ సిరిపురం గ్రామంలో మంగళవారం ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఐనాల కనకరత్నం, షేక్. లతీఫ్, దుమ్మాలపాటి బసవయ్య, నాగేశ్వరరావు, గద్దల కమలాకర్, నారపోగు నాగరాజు, లక్ష్మణరావు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

రెట్టింపు లాభం పేరిట నగదు స్వాహా

వేంసూరు: యాప్ ద్వారా సామగ్రి అమ్మకానికి పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించి బోర్డు తిప్పేసిన ఘటన ఇది. మండలంలోని కందుకూరుకు చెందిన కొందరికి గత ఫిబ్రవరిలో ఫోన్ చేసిన గుర్తుతెలియని వ్యక్తులు యాప్‌లో సామగ్రి అమ్మే తమతో జత కలిస్తే లాభాలు వస్తాయని చెప్పారు. తొలినాళ్లలో పలువురికి రెట్టింపు నగదు ఇచ్చారు. ఆపై ట్యాక్స్‌లు, జీఎస్‌టీ అంటూ ఒకరి నుంచి రూ.2.80లక్షలు, మరొకరి నుంచి రూ.93వేలు తీసుకుని ముఖం చాటేయడంతో వీరిద్దరు చేసిన ఫిర్యాదుతో మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వీరప్రసాద్ తెలిపారు. అయితే, బాధితుల సంఖ్య పెరిగే అవకాశముందని తెలిసింది.

ఆటో కార్మికుల సమావేశం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని సిద్ధారంరోడ్డు ఆటో ఓనర్స్, డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వసభ్య సమావేశం గౌరవాధ్యక్షుడు భయా కోటయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ ఆధ్వర్యంలో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా పర్సా వెంకన్న, అధ్యక్షుడిగా కొండపల్లి రాంబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా కిన్నెర పెద్దకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా క్షత్రియ ప్రసాద్‌సింగ్, మల్ల హరిబాబు, పంకప్రసాద్, సభ్యులుగా కూసంపూడి వెంకటేశ్వరరావు, జి.రాము, నర్సయ్య, కాటూరి శ్రీను, నాగరాజు, వెంకటేశ్వరరావు, కాశీరావు, కొండపల్లి రాము, జక్కంపూడి పుల్లయ్య, దారా వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.

రహదారిపై కూలిన వృక్షం



అన్నారుగూడెం సమీపాన రోడ్డుపై పడిన వృక్షం

తల్లాడ: తల్లాడ-కొత్తగూడెం రోడ్డులో అన్నారుగూడెం సమీపాన మంగళవారం సాయంత్రం భారీ వృక్షం విరిగి రోడ్డుపై పడింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ, మణుగూరు పట్టణాలకు నిత్యం వందలాది వాహనాలు వెళ్లే రహదారిపై అకస్మాత్తుగా చెట్టు కూలి పడింది. దీంతో వాహనాలు నిలిచిపోగాఎస్‌ఐ బి.కొండల్‌రావు పోలీసు, జీపీ సిబ్బందితో చేరుకుని చెట్ల కొమ్మలను తొలగించి రాకపోకలను క్రమబద్ధీకరించారు.